# 2011- రాశిఫలాలు

## వృశ్చికం

**జనవరి** ఈ మాసం కొత్త కార్యక్రమాలను చేపట్టి పనులు పూర్తి చేస్తారు. గృహ నిర్మాణ యత్నాలు సాగిస్తారు. కార్యాలయంలో ఉన్నతాధికారులు మీ ప్రతిభను గుర్తిస్తారు. నూతన కాంట్రాక్టులు లాభిస్తాయి. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. నూతన వ్యాపారాలు విస్తరిస్తాయి. ఉద్యోగులకు పదోన్నతుల సూచన. రాజకీయ, పారిశ్రామిక, కళారంగాల వారికి విదేశీ పర్యటనలు వుంటాయి. షేర్లు, భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. ఆకస్మిక ధనలాభ సూచన. ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది.

**ఫిబ్రవరి** ఈ మాసం ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. కొత్త పెట్టుబడులకు అనుకూలమైన కాలం. బంధువుల నుండి అందిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. శత్రువులను మిత్రులుగా మార్చుకుంటారు. మీ తెలివితేటలు నైపుణ్యం వెలుగులోకి వస్తాయి. ఆస్తి వివాదాలు తీరి ఊరట చెందుతారు. బాధ్యతలు నెరవేరుస్తారు. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగులకు పదోన్నతుల సూచన. పారిశ్రామిక రంగాలవారికి విదేశీ పర్యటనలు దీర్ఘకాలిక బాకీలు వసూలవుతాయి. సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**మార్చి** ఈ మాసం పాత సమస్యలే కొత్తకోణంలో తారసపడడం, వాటిని పరిష్కరించుకోవలసి రావడం జరుగుతుంది. ఎన్ని జాగ్రత్తలు పాటించినప్పటికీ ఒక సమస్యను పరిష్కరిస్తే మరో సమస్య ఎదురవుతుంది. వృత్తి, ఉద్యోగాల పరంగా శ్రమ అధికమవుతుంది. అయినప్పటికీ మీ శ్రమలో ఎటువంటి లోపం ఏర్పడదు. చిన్నపాటి అనారోగ్య సమస్యలు లెక్కపెట్టేవిగా ఉండవు. నిత్యం అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయడం చెప్పదగినది. నూతన పరిచయాలు లాభించేవిగా ఉంటాయి. వాహనాలు నడిపేటప్పుడు మెలకువలు అవసరం. ఏకపక్షనిర్ణయాలు ఎంతమాత్రం ఉపకరించవు. ఋణాలు చేయవద్దు.

**ఏప్రిల్** ఈ మాసం ప్రయాణాలు, ముఖ్యమైన కార్యక్రమాలను వాయిదా వేసుకోవడం మంచిది. ఎడ్డెమంటే, తెడ్డెమనే వారితో వాదించవలసి వస్తుంది. ధర్మబద్ధంగా మీకు రావలసిన ప్రయోజనాలు రాబట్టుకోవడానికి గాను పోరాడతారు. ఉన్నత విద్యా, ఉద్యోగ యత్నాలు నామమాత్రంగా ఫలిస్తాయి. జీవితభాగస్వామితో అభిప్రాయ భేదాలు చోటు చేసుకుంటాయి. మీ గుడ్‌విల్‌ను నిరూపించుకోవలసి రావడం శోచనీయమవు తుంది. మిత్రుల సహాయ సహకారాలు లభిస్తాయి. నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించండి.

Copyright © 2011 mulugu.com All Rights Reserved

**మే** ఈ మాసం పనులు నిదానంగా పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి కొంత వరకు మెరుగుపడుతుంది. నూతన ఒప్పందాలు చేసుకుంటారు. వివాహ, ఉద్యోగ యత్నాలు సాగిస్తారు. బంధుమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. వివాదాలకు దూరంగా ఉండండి. ఉద్యోగులకు స్థానచలనం ఉంటుంది. దూరప్రాంతాల నుండి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధిని సాధిస్తారు. చర్చాగోష్టులలో పాల్గొంటారు. విద్యార్థులు నిత్యం సరస్వతీ తిలకం ధరించడం శ్రేయోదాయకం. రాజకీయాల పట్ల ఆసక్తిని కనబరుస్తారు. ఇతరులకు సలహాలను, సూచనలను అందిస్తారు.

**జూన్** ఈ మాసం నేర్పు కలిగిన వారిగా పేరు పొందుతారు. పలురంగాల పట్ల మీకున్న అనుభవం ఉపకరి స్తుంది. ప్రచారంలో ఉన్న పుకార్లను ఎంతమాత్రం పరిగణలోనికి తీసుకోరు. వాయిదా పద్ధతులలో కొను గోళ్ళు చేయడానికి ఒప్పందాలను కుదుర్చుకుంటారు. విందు, వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు. ప్రత్యర్థుల వ్యూహాలకు, ప్రతి వ్యూహాలను అమలు పరుస్తారు. మంచి మాటలతో కార్యక్రమాలను ఏవిధంగా జయప్రదం చేసుకోవచ్చుననేది అనుభవ పూర్వకంగా తెలుసుకుంటారు. మొండి బాకీలను రాబట్టు కోవడానికి అన్ని రకాల ప్రయత్నించాలని గట్టిగా నిర్ణయించుకుంటారు.

**జూలై** ఈ మాసం ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. స్త్రీలతో వివాదాలు ఏర్పడకుండా జాగ్రత్తలు పాటించండి. ఆస్తి వివాదాలు, కోర్టు కేసులు పరిష్కార దశకు చేరుకుంటాయి. ఊహించని విధంగా అవకాశాలు పొందుతారు. జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఋణబాధల నుండి విముక్తిని పొందుతారు. ఇంటర్వ్యూలకు హాజరవు తారు. దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి. భూముల క్రయవిక్రయాలు లాభసాటిగా సాగుతాయి. స్పెక్యులేషన్ లాభించదు. నిత్యం ఆరావళి కుంకుమతో శ్రీ మహాలక్ష్మీదేవిని పూజించండి.

**ఆగస్టు** ఈ మాసం మిత్రులతో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. మీలోని సృజనాత్మకత వెలుగుచూస్తుంది. పూర్తిగా ఆశలు వదులుకున్న కార్యక్రమాలను సానుకూలము చేసుకోవటానికి కృషి చేసి కొంత పురోభివృద్ధి సాధిస్తారు. వ్యాపారాభివృద్ధి ఆశాజనకంగా ఉంటుంది. నిత్యం అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయడం చెప్పదగిన సూచన. పుస్తక పఠనం పట్ల ఆసక్తిని కలిగి వుంటారు. చిన్నపాటి ఒడిదుడుకులేర్పడినప్పటికీ వాటిని అధిగమించగలుగుతారు. నూతన గృహంలేక వాహనం కొనుగోలు సానుకూల పడుతుంది. నిత్యం అష్టగణపతి పీఠాన్ని సిద్ధగంధంతో పూజించండి.

**సెప్టెంబరు** ఈ మాసం వీసా పాస్‌పోర్ట్ అంశాలు ఒకింత పురోభివృద్ధిలో ఉంటాయి. మీవారెవరో, మీకు అపకారం చేసే వారెవరో స్పష్టంగా తెలుస్తుంది. వృత్తిపరంగా అభివృద్ధి సాధిస్తారు. తనఖాలు విడిపిస్తారు. ఇన్‌స్టాల్ మెంట్స్ కట్టడంలో కాస్త జాప్యం జరుగుతుంది. మీ మేధస్సు నలుగురిలో ప్రశంసించబడుతుంది. నమ్మకాలకు తావివ్వకుండా రోటీన్ సంతకాల విషయంలో సాంప్రదాయ, వ్యక్తిగత బంధుత్వాలకు అతీతంగా వ్యవహరించండి. గృహావసరాల ఖర్చులు మితిమీరుతాయి. ఆర్థిక ఒడిదుడుకులు చికాకు కలిగిస్తాయి. ప్రకటనలు లాభిస్తాయి. నిత్యం సిద్ధగంధంతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని అర్చించండి.

**అక్టోబరు** ఈ మాసం పనులు నిదానంగా పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. ఇంటాబయటా సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. నిత్యం తెల్లజిల్లేడు వినాయకునివద్ద తెల్లజిల్లేడు వత్తులతో దీపారాధన చేయండి. ఉద్యోగులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. దూరప్రాంత ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. కోర్టు, కేసులు ఓ కొలిక్కి వస్తాయి. సంఘసేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. సన్నిహితులతో కలిసి విందు, వినోదాలలో పాల్గొంటారు. లిఖిత పూర్వక ఒప్పం దాలు జరుగవలసిన చోట మౌఖిక ఒప్పందాలతో సరిపెట్టుకొనవలసి వస్తుంది.

**నవంబరు** ఈ మాసం ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. బాధ్యతలు సమర్థవంతంగా పూర్తి చేస్తారు. సంతానం కోసం అధికంగా ఖర్చు చేస్తారు. నూతన ప్రయత్నాలు కలిసి వస్తాయి. బంధుమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. నూతన పెట్టుబడులకు తొందరపాటు కూడదు. వాహనాలు, స్థలాలు, కొనుగోలు చేస్తారు. సంఘంలో గౌరవ ప్రతిష్టలు పెరుగుతాయి. వృత్తి, వ్యాపారాలలో పురోభివృద్ధి మధ్యస్తంగా ఉంటుంది.. జీవిత భాగస్వామితో విభేదాలు ఏర్పడకుండా జాగ్రత్త వహించండి. అష్టమూలికా గుగ్గిలంతో ఇంటియందు ధూపం వేయండి. నిష్ణాతుల సలహాలు, సూచనలను పరిగణలోనికి తీసుకుంటారు. లబ్దిని పొందుతారు.

**డిసెంబరు** ఈ మాసం కొత్త కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేయడానికి విఫలయత్నం చేస్తారు. విలువైన వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు. ఆరోగ్యవిషయంలో మెలకువ అవసరం. చర్చాగోష్టులలో పాలొంటారు. పుస్తకపఠనం యందు ఆసక్తి కలిగి వుంటారు. నూతన విద్యావకాశాలు లాభిస్తాయి. భాగస్వామ్య వ్యాపారంలో అభివృద్ధిని సాధిస్తారు. ఇంటిలో ఒకరి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించవలసి వస్తుంది. నిత్యం హనుమాన్ చాలీసా పఠించండి. రెన్యువల్స్ పట్ల అప్రమత్తత వహించండి. ఎగుమతి, దిగుమతి వ్యాపారస్తులు, ఫైనాన్స్ రంగంలోని వారు తొందరపడకుండా నిదానంగా వ్యవహరించడం చెప్పదగినది.

MULUGU.COM

Copyright © 2011 mulugu.com All Rights Reserved